కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 11, ఫిబ్రవరి 2024 8 పేజీలు

## నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం



2లో...

# ప్రజాపాలనలో ప్రజారంజక బడ్జెట్





- సంక్షేమానికి పెద్దపీట రాష్ట్ర బడ్జెట్
- ఆరు గ్యారంటీలకు అధిక ప్రాధాన్యత
- బడ్జెట్‌పై కరీంనగర్ జిల్లా వాసుల భిన్నస్వరాలు

2 లో..

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి 2024-25 వార్షిక సంవత్సరానికి గాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క శనివారం రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు. తెలంగాణ వార్షిక బడ్జెట్ మొత్తం రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా ఇట్టి బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలుస్తోంది.

### కలుషిత ఆహారం తిని ఒరిస్సాకు చెందిన
## ఇద్దరు వలస కార్మికులు మృతి

పలువురు ఆసుపత్రిలో చికిత్స



2లో...

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లో ఎస్‌విసి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 35 మంది కార్మికులు అస్వస్తతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు.



కలెక్టర్ పమేలా సత్పతి

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలి

కరీంనగర్, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కోరకు ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఈవిఎం వివి ప్యాడ్‌ల ఫసస్ట లెవెల్ చెకింగ్(ఎఫ్ఎల్‌సి)ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం తనిఖీ చేశారు.

2లో...

### మోదీ మూడోసారి
## ప్రధానమంత్రి కావాలి

- బిఆర్ఎస్ ప్రజలను మోసం చేసింది
- బిఆర్ఎస్ పై విమర్శతో కాంగ్రెస్ కాలయాపన
- కొండగట్టులో అంజన్న సన్నిధిలో ఎంపి బండి సంజయ్

మల్యాల, ప్రభాత వార్త: కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా కావాలి అని, ఇందుకోసం ప్రజాహిత కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు.



2 లో..

# మోదీ మూడోసారి ప్రధానమంత్రి కావాలి

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో మొదలు పెట్టనున్న ప్రజాహితం కార్యక్రమానికి ముందు శనివారం ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందించి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా విపత్తులో ప్రధాని మోడీ ప్రతి ఒక్కరికి ఉచితంగా వ్యాక్సిన్ అందించడమే కాకుండా ప్రపంచ దేశాలకు ఇక్కడి వ్యాక్సిన్ ని పంపించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రజలను మోసపరిచిందని, ప్రభుత్వం హయంలో రాష్ట్రంలోని పలు ఆలయాలకు ఇస్తామన్న నిధులు ఇవ్వకుండా గుడులకు కూడా ఎగనామం పెట్టారని, కొండగట్టు అంజన్న క్షేత్రానికి వచ్చిన కేసీఆర్ 100 కోట్లు ఆపై ఎంతైనా ఇస్తామని ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేశారని సంజయ్ విమర్శించారు. తాను రైతుల పక్షాన పోరాటం చేయడమే కాకుండా నిరుద్యోగుల పక్షాన ఎన్నో కేసులు పెట్టిన బెదరకుండా ప్రజల కోసం తాను ఎన్నో పోరాటాలు చేశానన్నారు. ఎంపిగా అయినప్పటి నుండి తాను చేయించిన అభివృద్ధి లెక్క నయా పైసా తో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో బిఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ కూడా పోటీ పడుతుందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత ప్రభుత్వం లెక్కలను చూపుతూ టైంపాస్ చేస్తుందే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని అన్నారు. స్వచ్ఛమైన పాలనకు కేరాఫ్ నరేంద్ర మోదీ ప్రభుత్వం అని, ఈసారి ఎన్నికల్లో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కొండగట్టు నుండి అంజన్న దయవల్ల రాష్ట్రంతో పాటు దేశం సుబిక్షంగా ఉండాలని, కాంగ్రెస్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాహిత కార్యక్రమం ద్వారా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేపట్టిన అనేక ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రధాని మోదీ కీర్తి ప్రతిష్టలను ప్రజల ముందుకు తీసుకువెళ్తున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. దేశానికి వన్నె తెచ్చిన మోడీ నేతృత్వంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, అంజన్న దయతో అన్ని అనుకున్నట్లే జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేణు, మండల శాఖ అధ్యక్షులు శ్రావణ్ తో పాటు మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల ప్రాంతాల బిజెపి నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

## కలుషిత ఆహారం తిని ఒరిస్సాకు చెందిన ఇద్దరు వలస కార్మికులు మృతి

మొదటి పేజి తురువాయి..

ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 33 మందికి అస్వస్థత కాగా పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో ఇద్దరు కార్మికులు చంద్రశేఖర్ భారీహా (60) సంవత్సరాలు, లలితా మాజీ (26)లు మృతి చెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతుండగా వారిలో నలుగురి పరిస్థితి ఆందోళన కరంగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో చంద్రకాంతి, పింగల్ ముండా, పోర్తంబిరియా, చెంచోరా ఉన్నారు. సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం చనిపోయిన మృతురాలు చంద్రశేఖర బారీహా మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఇటుక బట్టి యాజమానులు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ రాఘవాపూర్‌లోని కార్మికులు నివసిస్తున్న ఇటుక బట్టి స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి ఎప్పుడెప్పుడు ఏ ఆహార పదార్థాలు తిన్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివరాలను తెలుసుకున్న వారిలో డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, రాఘవాపూర్ పిహెచ్‌సి డాక్టర్ మమత, హెచ్ఈవో రాజేష్, పెద్దపల్లి సిఐ ఆర్‌కృష్ణ, బసంతనగర్ ఎస్ఐ వెంకటేష్ ఉన్నారు. అనంతరం ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజాపాలనలో ప్రజారంజక బడ్జెట్

మొదటి పేజి తురువాయి..

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజాపరిపాలనను అందిస్తానని చెప్పిన రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో రెవిన్యూశాఖకు 2,0178 కోట్లు కాగా మూలధన వ్యయం క్రింద 29.669 కోట్లుగా పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో శాఖల వారిగా చూసినట్లయితే నిధుల కేటాయింపులు ఇలా ఉన్నాయి. ఆరు గ్యారంటీల అమలు కోసం రూపాయలు 53.196 కోట్లు పరిశ్రమల శాఖకు రూ.2543 కోట్లు, ఐటి శాఖకు రూ. 774 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 40080 కోట్లు, పురపాలక శాఖకు 11692 కోట్లు, మూసి రివర్ ప్లాంట్‌కు 1000 కోట్లు, వ్యవసాయ శాఖకు 19746 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 13013 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు, బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం 1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8000 కోట్లు, విద్యారంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు 500 కోట్లు, తెలంగాణలో ఉన్న వివిధ యూనివర్సిటీల సదుపాయాల కోసం రూ.500 కోట్లు, వైద్యరంగానికి 11500 కోట్లు, విద్యుత్ గృహ జ్యోతికి రూ.2418 కోట్లు, విద్యుత్ సంస్థలకు 16825 కోట్లు, గృహ నిర్మాణానికి 7740 కోట్లు, నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు. కాగా ఇట్టి బడ్జెట్ తెలంగాణ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ వర్గాలు భావిస్తుండగా ప్రతిపక్షాలు మాత్రం ఇవి అంకెల గారెడి బడ్జెట్ అని కాగా రాజకీయ చైతన్యం కలిగిన కరీంనగర్ వాసులు రాష్ట్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు వినిపిస్తున్నారు.

# పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే పీడీయాక్ట్ నమోదు

**-30 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను పట్టుకున్నపోలీసులు**

**-ఆరుగురి పై కేసు నమోదు**

**-ముగ్గురి అరెస్ట్, రూ.10 వేలనగదు, సెల్‌ఫోన్‌తో పాటు వాహనం సీజ్**

**-హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి**

***జమ్మికుంట(హుజురాబాద్ ఆర్సీ)ప్రభాతవార్త:***

రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి, అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి హుజురాబాద్ టౌన్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్న రేషన్ డీలర్‌తో పాటు మరికొందరీ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ షహాన సుల్తానా, తోకలపల్లిలోని మరో రేషన్ షాప్‌ను సైతం ఇంచార్జ్ డీలర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం సుల్తానా భర్త రహీమోద్దిన్ సహకారంతో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పక్కదారి పటించేందుకు పథకం పన్నారని అన్నారు. కరీంనగర్‌కు చెందిన రేవెల్లి అనిల్‌కుమార్‌కు రూ.16లక కిలో చొప్పున విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని అన్నారు. మహేంద్రా ట్రాలీ వాహనం ద్వారా సరఫరా చేసేందుకు డ్రైవర్ రేవెల్లి జంపయ్యకు అప్పగించడంతో, బియ్యాన్ని తరలించే సమయంలో రాజపల్లి వద్ద మాటు వేసి ఉన్న ఎస్సై సాంబయ్యగౌడ్, ఐడీ పార్టీ పోలీసులు అనుమానం వచ్చి మహేంద్ర ట్రాలీ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో రేషన్ బియ్యాన్ని తరలించడం గుర్తించారని అన్నారు. ఆ వాహనంలో డ్రైవర్‌తో పాటు డీలర్ భర్త రహీమోద్దిన్‌లను విచారించగా, బ్రోకర్ అనిల్‌కుమార్‌కు విక్రయించేందుకు తీసుకెళ్లుతున్నామని తెలిపారని వివరించారు. అనిల్‌కుమార్ రూ.16లకు కొనుగోలు చేసి, వాటిని సిరిసిల్ల జిల్లా మీదుగా కామారెడ్డికి తరలించి, కిలోకు రూ.21లకు బియ్యాన్ని విక్రయిస్తారని విచారణలో తెలిందన్నారు. గత కొంతకాలంగా ఈ దందా కొనసాగుతుందనీ అన్నారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించిన రేషన్ డీలర్ షహానా సుల్తానా అందుకు సహకరించిన ఆమె భర్త రహీమొద్దిన్, ట్రాలీ డ్రైవర్ రేవెల్లి జంపయ్యలను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు రేషన్ బియ్యం దందా నడిపించే చెల్పూర్‌కు చెందిన మాజీ సమయ్య, బ్రోకర్ అనిల్‌కుమార్‌తో పాటు కామారెడ్డికి చెందిన మరో వ్యక్తి పై కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నామన్నారు. అరెస్ట్ చేసిన వారి నుంచి రూ.10 వేల నగదుతో పాటు సెల్‌ఫోన్, మహేంద్ర ట్రాలీ వాహనాన్ని సీజ్ చేశామని తెలిపారు. రేషన్ బియ్యాన్ని పక్కదారికి వెళ్లకుండా పట్టుకున్న ఎస్సై సాంబయ్య, ఐడీ పార్టీ పోలీసులు అవినాస్, కుమార్, మొండయ్యలను అభినందించారు. ఇప్పటి వరకు నెల రోజుల్లో డివిజన్ పరిధిలో నాలుగు చోట్ల కేసులు నమోదు చేసి, 500 క్వింటాళ్ల రేషన్ బియ్యం, లారీ, ట్రాక్టర్, మూడు టాటా మ్యాజిక్ వాహనాలు, ఆటో, రెండు రైస్ మిల్లులను సీజ్ చేసి 15 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో టౌన్ ఇంచార్జ్ సంతోష్ కుమార్, ఎస్సై సాంబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డీలర్ పై సివిల్ సప్లాయి అధికారుల కేసు నమోదు

హుజురాబాద్ మండలం తోకలపల్లి గ్రామంలో రేషన్ దుకాణం నంబర్ 2049118ను హుజురాబాద్ డీటీసీఎస్ వసంతరావు, ఎఫ్ఐ వినోద్‌కుమార్‌లు తనిఖీ చేశారు. ఈ రేషన్ షాపును చెల్పూర్ రేషన్ డీలర్ షహానా సుల్తానా ఇంచార్జ్ డీలర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కేటాయించిన బియ్యంలో 13 క్వింటాళ్ల 64 కిలోల బియ్యం తక్కువ వచ్చినట్లు గుర్తించడం జరిగిందనీ, ఆమె పై 6 ఏ కేసు నమోదు చేసి, జిల్లా కలెక్టర్, జిల్లా సివిల్ సప్లాయి అధికారులకు తదుపరి చర్యలకే నివేదిక సమర్పించినట్లు వారు పేర్కొన్నారు.

### రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు

# ఈవీఎంలను సిద్ధం చేయాలి



మొదటి పేజి తురువాయి..

కరీంనగర్, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కోరకు ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఈవిఎం వివి ప్యాడ్‌ల ఫసస్ట లెవెల్ చెకింగ్(ఎఫ్ఎల్‌సి)ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని అన్నారు. ఈఇఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంఓల అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, డిఆర్ఓ కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, ఎంఐఎం బర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం

**- డూప్లికేట్, పుట్టిన తేదీ తప్పులు సవరించాలి**

**- మీ సేవా అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉండొద్దు**

**- ప్రభుత్వ భూముల వివరాలు త్వరగా అందించాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** నాణ్యమైన ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఓటరు జాబితాలో సవరణలు, మీ సేవ అప్లికేషన్లు పెండింగ్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూముల వివరాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ (విసీ) హాల్ ఉంచి జిల్లాలోని ఆర్‌డిఓలు,, తహసీల్దార్‌లతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డూప్లికేట్, పుట్టిన తేదీ తప్పుగా పడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పామ్ 7 తీసుకుని సవరణలు చేయాలని వాటిని ఆన్‌లైన్‌లో ఈ నెల 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో నాణ్యమైన సమాచారం ఉండడమే తమ లక్ష్యమన్నారు. ఆర్‌డిఓ కార్యాలయాల్లో పుట్టిన తేదీ, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సరైన వివరాలు ఉన్న వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పెర్కోన్నారు. కోర్టు కేసులు విషయమై చర్చించారు. దీనిపై ముస్తాబాద్ తహసీల్దార్ సమాచారం ఇవ్వకపోవడంతో కలెక్టర్ మందలించారు. పూర్తి వివరాలతో తనను కలువాలని పెర్కోన్నారు. అనంతరం ప్రభుత్వ భూముల వివరాల సేకరణపై మాట్లాడారు. వీర్నపల్లి మండలంలో ప్రభుత్వ భూముల వివరాలను తహసీల్దార్ ఇవ్వడంతో ఆయనను కలెక్టర్ అభినందించారు. మిగతా తహసీల్దార్‌లు అందరు ఆయా శాఖల పరిధిలోని భూమలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఎస్‌డిసీ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో బాలుడి కిడ్నాప్ కలకలం





**- విచారణ జరిపిన పోలీసులు - వదంతులను నమ్మొద్దు**
**- మల్యాల సిఐ దామోదర్ రెడ్డి**

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలో శనివారం కిడ్నాపర్ల ముఠా సంచరించినట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వెళ్ళే బాలుడిని అపహరించేందుకు యత్నించారన్న వైనంపై సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. బిసి కాలనీకి చెందిన ఎండి. షోయబ్ (14) అనే బాలుడు శనివారం ఉదయం హైస్కూల్ కి నడుచుకుంటూ వెళ్తుండగా కారులో వచ్చిన గుర్తు తెలియని నలుగురు ఆగంతకులలో ఇద్దరు వ్యక్తులు విద్యార్థిని వెంబడించి, కిడ్నాప్ చేసేందుకు విఫలయత్నం చేశారని, దీన్ని గమనించిన అక్కడే ఉన్న జిమ్ మాస్టర్ ఎండి. శంషుద్దీన్ గమనించి సంఘటనపై వెంటనే 100కు సమాచారం అందించగా పోలీసులు చేరుకుని సంఘటన వివరాలను బాలుని ద్వారా తెలుసుకున్నారు. వెంటనే మల్యాలలోని అన్ని కూడళ్ళలో గల సిసి కెమెరా ఫుటేజీల పరిశీలన పోలీసులు ప్రారంభించారు. ఎక్కడ సాక్షాధారాలు లభించలేదని తెలిసింది.

**వదంతులను నమ్మొద్దు...**

**మల్యాల సిఐ దామోదర రెడ్డి...** కిడ్నాప్ జరిగిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని, సంబంధిత బాలుడు తనను ఎవరో పట్టుకున్నట్లు అనిపించిందని తెలిపి, చెప్పే వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని మల్యాల సిఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ కుమారస్వామి తెలిపారు. అంతేకాకుండా బాలుడు పాఠశాల వెళ్ళేందుకు సతాయించేవాడని, తమ విచారణలో అతని తండ్రి తెలిపారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది కేవలం పుకార్లు మాత్రమేనని, ఎటువంటి కిడ్నాప్ సంఘటన జరగలేదని, ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని, ఎటువంటి అనుమానిత వ్యక్తుల కదలికల పైనా లేదా సంఘటనను జరిగితే వెంటనే 100 నెంబర్ కి లేదా మల్యాల సిఐ, ఎస్ఐ నెంబర్లకు డయల్ చేసి సమాచారం అందించాలని, పోలీసులు తక్షణమే స్పందించడం జరుగుతుందన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- సోషల్ మీడియాలో వాదంతులు నమ్మవద్దు**
**- అనుమానిత వ్యక్తులు ఉంటే సమాచారం అందించండి**
**- సిఐ ఆర్. ప్రకాష్ గౌడ్**

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి సర్కిల్ పరిధిలో ఎవరైనా చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని సిఐ ఆర్. ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. సర్కిల్ పరిదిలోని చొప్పదండి, రామడగు, గంగాధర మండలల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉన్నతాధికారుల అదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తానని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షనకు సర్కిల్ పరిధిలోని అన్ని పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ మద్యకాలంలో పిల్లల కిడ్నాపులు సోషల్ మీడియాలో ఎక్కువగా వస్తున్నాయని ఆలాంటి వాదంతులను నమ్మవద్దని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులపైన అనుమానం ఉన్న పోలీస్‌శాఖకు తక్షణమే సమాచారాన్ని అందించాలని కోరారు. యువత సన్మార్గంలో నడుచుకోవాలని, రోడ్లపైన గుంపులు గంపులుగా ఉండి ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్‌శాఖకు అందరు సహకరించాలని కోరారు. భూతగాదాలు ఉంటే కోర్టులోనే పరిష్కారించు కోవాలని సూచించారు. పోలీసులు ప్రజలతో మమేకమై ఉంటారని, తప్పులు చేస్తే మాత్రం ఎవరినైనా సహించేది లేదని స్పష్టం చేశారు.



# నారాయణపూర్‌లో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైంది. నారాయణపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కూలి బోగ సుమలత ఎప్పటి లాగే కూలి పనికి వెళ్లగా, శనివారం ఉదయం సుమారు 11గంటల ప్రాంతంలో ఇంట్లో మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఫైరింజన్ సహయాంతో మంటలు చల్లార్చారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలానికి తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి చేరుకొని బాధిత మహిళకు 5వేల రూపాయల నగదు, క్వింటాల్ బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.



# ఎస్సారెస్పి కాలువలో మృతదేహం లభ్యం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** గత రెండు రోజుల క్రితం ఎస్సారెస్పి కాలువలో పడి గల్లంతైన వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైనట్లు ఎఎస్ఐ రాములు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రొయ్యల గణేష్(27) అనే వ్యక్తి కాలువలో పడి గల్లంతయ్యాడు. ఈనెల 8న మృతుని తమ్ముడు గౌతమ్ గ్రామ శివారులోని ఎస్సారెస్పి కాలువలో నీళ్ళ కోసం దిగగా ప్రమాదవశాత్తు కాలుజారి పడ్డాడు. అతడిని కాపాడబోయిన గణేష్ నీళ్ళల్లో పడి కొట్టుకపోయాడు. కాగా శనివారం ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని ఎస్సారెస్పి కాలువలో మృతదేహం లభ్యం కాగా మృతుడి తల్లి రొయ్యల గోదావరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## అవినీతిపై విచారణ జరపాలని

# ఈడికి ఫిర్యాదు

**ముత్తారం, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత ఐదేళ్లుగా జరుగుతున్న సుతిలి కొనుగోలులో జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణంపై, కొనుగోలు కేంద్రాలకు గనీ బ్యాగుల తరహాలో సుతిలి పంపిణీ, సహకార సంఘంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ (ఇడి)కి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల రాజయ్య ఫిర్యాదు చేశారు. ముత్తారం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగిన సుతిలి, వాటర్ బిల్లు, ల్యాండ్ రెంట్ పేరిట, ఆఫీస్ మెంటెనెన్స్ ఖర్చుల కొనుగోలు కుంభకోణంపై విచారణ జరిపించాలని, ఈ సీజన్‌లో గన్నీ సంచుల తరహాలోనే సుతిలి కూడా సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో సరఫరా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని, ఎవరూ కూడా బయట మార్కెట్‌లో సుతిలి కొనుగోలు చేయకుండా తగు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన
# జనతాదళ్ రాష్ట్ర కార్యదర్శి వాసు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన తోడేటి సౌందర్య షార్ట్‌సర్క్యూట్‌తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జనతాదళ్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ మృతురాలి కుటుంబ వ్యవసాయ ఆధారిత కుటుంబమని, ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, కమలాపూర్ మండల తహసిల్దార్, మంత్రి కొండ సురేఖను కోరారు.

# సోషల్ మీడియాలో వచ్చే వధంతులను నమ్మవద్దు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వధంతులను ఎవరూ నమ్మవద్దని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పిల్లలను ఎత్తుకు వెళ్లే ముఠా తిరుగుతుందనే విషయంపై సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని, చిన్న పిల్లలకు సంబంధించిన కిడ్నాప్ కేసులు ఎక్కడా నమోదు కాలేదని, ఇవన్ని వధంతులని, ఎవరూ నమ్మకూడదని స్పష్టం చేశారు. ఒక వేళ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని ఆయన సూచించారు.

# మిట్ట మధ్యాహ్నం రెచ్చిపోయిన చైన్‌స్నాచర్లు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మండలంలోని వెంపల్లి గ్రామ శివారులో శనివారం మిట్టమధ్యాహ్నం చైన్ స్నాచర్లు మహిళ రైతు మెడలో నుండి రెండు తులాల బంగారు పుస్తెల తాడు తెంపుకొని పరారయ్యారు. వివరాళ్ళోకి వెళితే వెంపల్లి గ్రామానికి చెందిన సకినపల్లి రాజు(60) అనే మహిళ రైతు వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు మాట మాట కలిపి వివరాలు అడిగి ఆమె మెడలో ఉన్న బంగారు చైన్‌ను లాగి తెంపుకుని అక్కడి నుండి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి దర్యాప్తు చేపట్టారు.

# అనుమాని వ్యక్తి స్టేషన్‌కు అప్పగింత

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గ్రామస్తులు, మాజీ సర్పంచ్ పరుశ రాములు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. తాయత్తులు కట్టడానికి వచ్చానని, నిమ్మకాయల కోసం తిరుగుతున్నానని, అనుమానాస్పదంగా ఆ వ్యక్తి చెప్పడంతో గ్రామస్తులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు.



# పివికి భారత రత్న రావడం పట్ల హర్షం



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: మాజీ ప్రధాని తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి నర్సింహరావుకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించడం పట్ల ఎన్జీవో పివి సేవా సమితి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెక్సీని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ పివి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఆర్థిక సంస్కరణలతో మొదలుకుని అణుశక్తితో దేశం ఆర్థికంగా ఎంతో ఎదిగిందన్నారు. హుజురాబాద్‌ని పివి పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివి సేవా సమితి నాయకులు వెంకటరెడ్డి, మనోజ్, స్వరూప, ముత్యం రావు, రాజేంద్రప్రసాద్‌లతో పాటు వైద్యులు రామలింగారెడ్డి, విద్యాసాగర్, మాధవరావు, శ్రీహరి, సురేష్‌గౌడ్, కన్నయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రమాకాంత్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తహశీల్దార్ మాధవి



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో రమాకాంత్ (నాని) స్మారకార్థం ఆర్కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను మండల తహశీల్దార్ మాధవి ప్రారంభించారు. గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి పద్మ - శ్రీనివాస్ ల కుమారుడు రమాకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా రమాకాంత్ స్మారకార్థం అతని పేరునా శ్రీకాంత్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆర్కె ఫౌండేషన్ ను ఏర్పాటు చేశారు. ఆర్కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మండల తహశీల్దార్ మాధవి, ఎంపిటిసి లక్ష్మి రవీందర్, కార్యదర్శి వినీల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి, కేజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన, క్రీడాకారులు రమాకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆత్మశాంతి కలగాలని మౌనం పాటించారు. అనంతరం తహశీల్దార్ మాధవి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ను ధరించి జాగ్రత్తగా నడపాలని సూచించారు. వాహనాలను అజాగ్రత్తగా నడపడం వలన ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు కడుపుకోత ఏర్పడుతుందని తెలిపారు. యువత ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు లక్ష్మణ్, రాజేందర్, కుమార్, దేవేందర్, కృష్ణ, ప్రశాంత్, పున్నం సందీప్, ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె .. గోడ పోస్టర్ ఆవిష్కరణ



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో మండల సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలనే గోడ పోస్టర్ ను శనివారం మండల సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరోకటని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొస్తామని, కుటుంబానికి 15 లక్షలు పంపిణీ చేస్తామని, 44 కార్మికుల చట్టాలను రైతు వ్యతిరేక విధానాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా నిలిచినందున నిరసనగా చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ డి. వెంకటేష్, మండల నాయకులు తడిగొప్పుల రాజయ్య, మంత్రి రవి, శంకర్, రాజయ్య, రమేష్, సదానందం, మల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం జెపిఎల్ టోర్నమెంట్ ను జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం క్రీడా మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఏసిఎస్ ఛైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కు వినతి అందజేసిన పౌర హక్కుల సంఘం నాయకులు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రామగిరి మండలం లంకేకేసారం గ్రామంలో సాయి బ్రిక్ యాజమాని ఐండ్ల విష్ణు ఒరిస్సా వలస కార్మికులను తొమ్మిది మందిని విపరీతంగా కర్రలతో, చెప్పులతో కొట్టడంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీకి శనివారం పౌర హక్కుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఇటుక బట్టీలలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, వెట్టి చాకిరి, శ్రమదోపిడీ వీటన్నింటిపై పైరౌర హక్కుల లేబర్ కమిషనర్, మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్, హోంమంత్రికి ఫిర్యాదు చేసినప్పటికీ, సుప్రీం కోర్టులో పిల్ వేస్తే రెండు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసిందనీ, అయినప్పటికీ హత్యలు, అత్యాచారాలు, దాడులు, శ్రమదోపిడీ జరుగుతూనే ఉందని, వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. వినతి సమర్పించిన వారిలో పౌర హక్కుల సంఘం నాయకులు బొడ్డుపల్లి రవి, నార వినోద్, పుల్ల సుచరిత ఉన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ఎమ్మెల్సీగా ఎన్నికైన మొదటిసారి బల్మూరి రాక

### - జమ్మికుంట మాజీ జడ్‌పిటిసి ఆరకాల వీరేశలింగం

జమ్మికుంట, ప్రభాత వార్త: ఎమ్మెల్సీగా ఎన్నికైనా మొట్టమొదట సారి హుజురాబాద్ నియోజకవర్గానికి విచ్చేస్తున్న బల్మూరి వెంకట్ కి ఘన స్వాగతం పలకాలని జమ్మికుంట మాజీ జడ్‌పిటిసి ఆరకాల వీరేశలింగం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 11 గంటలకు మొత్కులగూడెం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం అక్కడి నుండి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం అక్కడే కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తారని అన్నారు. అనంతరం మధ్యాహ్నం బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆయనకు ఘన స్వాగతం పలకడానికి ఎస్సీ సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్, యువజన విభాగం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ఉన్నత విలువలు పెంపొందించుకోవాలి

### - గుంటి రాజయ్య



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మానవ జన్మ చాలా ఉత్తమమైనదని, అటువంటి మానవ జన్మ చాలా సంక్లిష్టంలో సాగుతున్నదని అటువంటి మానవ జన్మలో మనం చాలా సుఖవంతంగా ముందుకు సాగాలంటే ప్రతి నిమిషం ప్రశాంతంగా గడపాలని, అందుకు ధ్యానం చాలా ఉత్తమమైనదని, చిన్నతనం నుండే అలవాటు చేసుకోవాలని గుంటి రాజయ్య అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కనీసం 30 నిమిషాలు ధ్యానం చేయడం అవసరమని, ధ్యానం ద్వారా చక్కటి మానసిక స్థితి పొందవచ్చునని, తద్వారా విద్యలో రాణించవచ్చునని బ్రహ్మకుమారీస్ గుంటి రాజయ్య వివరించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల జమ్మికుంటలో జరిగిన ఆత్మజ్ఞాన సమావేశంలో వివరించారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి గురువులు బోధించే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని, చక్కని నడవడికతో ముందుకు సాగాలని తెలిపారు. జమ్మికుంట లో ఉన్న బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం వారి అధ్యయన కేంద్రానికి వచ్చి ఆత్మ జ్ఞానస్థితిని పొందాలని బ్రహ్మకుమారీస్ సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరవుతున్న ఎమ్మెల్సీ బల్మూరి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని మామిడాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగారావు హాజరవుతున్నట్లు పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఖేలో-కూదో మౌజ్ మనావో పేరుతో ఘనంగా ఎక్స్ ప్లోరికా వార్షిక క్రీడా వేడుకలు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ క్రీడా మైదానంలో ఖేలో-కూదో మౌజ్ మనావో పేరిట ఘనంగా నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు పాఠశాల పతాక ఆవిష్కరణ గావించి, పావురాలను గాలిలోకి వదిలిపెట్టి, క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా ఉత్సవాలను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులచే వివిధ ఆటలు, డ్రిల్, కవాతులు, గౌరవ వందనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు క్రీడాపోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, ప్రాచీ, వినోదరావు, వియుఎం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ట బసు, సమన్వయకర్తలు బల్బీర్ కౌర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పిఈటీలు ప్రశాంత్, ప్రవీణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హమ్మింగ్ బర్డ్ ఒలంపియాడ్‌లో అచీవర్స్ విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు హమ్మింగ్ బర్డ్ ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్, స్పెల్ బీ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్‌ను గెలుపొందారు. ఇందులో జె.శ్రీయాన్స్ 3వ తరగతి, జె.చైత్రశ్రీ 4వ తరగతి, కె.హర్షత్ వర్మ 3వ తరగతి, సిహెచ్.యశ్వంత్ రెడ్డి 3వ తరగతి, ఈ.ఇషిత నాయక్ 4వ తరగతి, జి.సిద్దేశ్వర్ రెడ్డి 5వ తరగతి, ఎం.యశ్విని 4వ తరగతి, జి.శ్రీనిక 4వ తరగతి సర్టిఫికెట్స్ సంపాదించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.

# పశువుల కొట్టాన్ని తలపిస్తున్న ప్రయాణ ప్రాంగణం

**- ఇబ్బందులు పడుతున్న బస్సు డ్రైవర్లు, ప్రయాణికులు**



**ధర్మపురి,ప్రభాతవార్త :** గత కొంతకాలం నుండి ధర్మపురి క్షేత్రంలో పశువులు రోడ్లపై సంచరిస్తూ,రాత్రినుండి ఉదయం వరకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సమూహంగా ఉంటుండగా ప్రయాణ ప్రాంగణం పశువుల కొట్టాన్ని తలపిస్తుంది.దాంతో ఒక వైపు బస్సు డ్రైవర్లు ఉదయం వేళలో బస్సులను ప్లాట్ ఫాంల వద్దకు తీసుకువెళ్లడానికి ఇబ్బందులు పడుతుండగా మరోవైపు ప్రయాణికులు సైతం అసౌకర్యానికి గురవుతున్నారు.స్థానికులు కొందరు పశువులను పెంచుకుంటూ వాటి ఆహారం కోసం రోడ్లపై వదిలిపెడుతున్నారు. దాంతో అవి ప్రతిరోజు రోడ్లపై సంచరిస్తూ,ప్రధాన కూడళ్ల వద్ద నిలిచి ఉంటుండగా రోడ్లపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే రోడ్లపై కూరగాయాలు,పండ్లు అమ్మేవారికి సైతం పశువులతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదిలిపెడితే వాటిని గోశాలకు తరలిస్తామని మున్సిపల్ అధికారులు కొన్ని నెలల క్రితం ఒక ప్రకటన జారీ చేయగా,కేవలం ప్రకటన తోటే సరిపెట్టుకున్నారు.తప్ప ఇంత వరకు చర్యలు మాత్రం తీసుకున్న దాఖలు లేవు.ఇకనైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు,స్పందించి రోడ్లపై పశువులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలంటే సర్వీస్ విభాగాల పాత్ర గణనీయం

**- ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త** ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలంటే సర్వీస్ విభాగాల పాత్ర గణనీయమనిసింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 11వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్ని గనులలో సింగరేణి స్థితి గతులను గురించి, ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంటల్ సభ్యులు సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో 2023-24 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాకత, బొగ్గు రవాణాపై, 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి తదితర అంశాలపై మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి, ఉద్యోగుల నుంచి వారి అభిప్రాయా లు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించా రు. సమావేశం లో ఎఐటియుసి ప్రతినిధి శివ శంకర్, మల్టీడిపార్ట్మెంట్ సభ్యులు డిజిఎం పర్సనల్,



అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం పర్చేజ్ హరినారాయణ, సర్వే అధికారి బాక్యదేశాయి, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జిఎం ఆఫీస్, డిస్పెన్సరీ, రెస్క్యూ, ఎఐటియుసి ఉద్యోగులు తదితరులున్నారు.

# కువైట్ కాంగ్రెస్ నాయకురాలికి అభినందన

**- ఐఎల్‌వో హక్కుల పుస్తకం బహుకరణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి),ప్రవాస భారతీయుల విభాగం (ఎన్నారై సెల్),కువైట్ కో కన్వీనర్‌గా ఇటీవల నియమితులైన కళ్యాణి చొప్పలను తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి శనివారం హైదరాబాద్‌లో అభినందించారు.ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) వారు ప్రచురించిన వలస కార్మికుల హక్కుల పుస్తకాన్ని ఈ సందర్భంగా వారు ఆమెకు బహుకరించారు.సింగిరెడ్డి నరేష్‌రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉన్నదని,ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అనేది తాత్కాలిక బడ్జెట్ కాబట్టి రెండు మూడు నెలల్లో ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌లో ప్రభుత్వం తగిన నిధులు కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత ప్రభుత్వం ప్రవాసీ భారతీయ భీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాద భీమా పథకంలో సహజ మరణాన్ని కూడా చేర్చాలని కోరారు.

# కరీంనగర్ వార్త

# బడ్జెట్‌లో విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజినీకాంత్**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా అన్యాయం చేసిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజినీకాంత్ అన్నారు. మెస్ చార్జీలు, ఫీజు రియంబర్స్మెంట్‌పై కనీసం అసెంబ్లీలో సమావేశాలలో స్పష్టతరాన్ని పరిస్థితి ఉన్నది మూడు సంవత్సరాల నుండి విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటన్ బడ్జెట్‌లో విద్య రంగానికి 7.8శాతం మాత్రమే కేటాయించిందని, గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు 2,296 కోట్లు పెరిగిందని, కానీ కేవలం జీతాలకు మాత్రమే సరిపోతున్న బడ్జెట్ విద్యారంగం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే యూనివర్సిటీలకు తగిన బడ్జెట్ కేటాయించకపోవడం అని, కావున బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించే బడ్జెట్

**- బీజేపీ సీనియర్ నాయకులు పి.సుగుణాకర్‌రావు**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలతో పాటు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుకై బడ్జెట్‌లో తగు కేటాయింపులు చేయలేదని బీజేపీ సీనియర్ నాయకులు పి.సుగుణాకర్‌రావు అన్నారు. ఎన్నికల హామీలు నీటి మూటలేనని నిరూపితమైందని, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణము, యువతకు కేటాయింపులు నామమాత్రమే అని, ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు కావని చెప్పకనే చెప్పారని పేర్కొన్నారు.

# టాటా ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రక్తదానం ప్రాముఖ్యత తెలియజేస్తూ కరీంనగర్ బ్రాంచ్ టాటా ఎఐఎ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రక్తదానం చేద్దాం మన సహృద్భావాన్ని చాటుదాం అనే నినాదంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగులు, సలహాదారులు రక్తదానం చేశారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ నుర రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. టాటా కంపెనీ 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 12వ తేదీన వార్షికోత్సవ కార్యక్రమం జరుపుతూ ఆరోజు కూడా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. మెగా రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా చైర్మన్ పి.కేశవరెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎంఎల్ఎన్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు, టాటా కంపెనీ కరీంనగర్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి, సుమలత, ఆదర్శ్, చంద్రశేఖర్ గౌడ్, ట్రైనర్ వెంకటేష్ వర్మ, అకౌంటెంట్ మహేందర్, లీడర్లు, ఏజెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఎస్ఐగా సాంబమూర్తి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల ఎస్ఐగా ఎస్.సాంబమూర్తిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ.. నిజాయితీగ ప్రజలకు సేవ చేస్తానన్నారు. పైరవీలకు తావులేకుండా బాధితులకు న్యాయం అందిస్తానని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# డిఎ, పిఆర్సీ బకాయిలను, టెట్ సమస్యను సత్వరమే పరిష్కరించాలి

## టిఎస్ యూటిఎఫ్ డిమాండ్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

టెట్ సమ స్యను సత్వరమే పరిష్కరించి బదిలీలు, పదో న్నతులు చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి తిరుకో వెల శ్యామ్ సుంధర్,అంబటి భూవనేశ్వర్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టి మాట్లాడారు. గురు కులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్క రించి బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల పని భారం తగ్గిస్తూ ప్రతి పాఠశాలలో కర్టేకర్‌ను నియ మించా లన్నారు. పదోన్న తులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి. ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని,పాఠశాలల్లో నిర్వహి స్తున్న ఎఫ్ఎల్ ఎన్ ప్రోగ్రామ్స్ సమీక్షించా లని, ఉపాధ్యా యుల బదిలీలు,పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని,పిఆర్సీ డిఎ బకా యిలను వెంటనే మంజూరు చేయాలన్నారు. పదోన్న తులు చేపట్టాలని 5 శాతం ఐఆర్‌ను రివైస్ చేయాలని రాష్ట్ర ప్రభు త్వంను కోరుతోందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ మైనార్టీ స్కూల్స్ ప్రధాన కార్యదర్శి దగ్గు రాకేష్, కోశాధికారి కోమాకుల రాజు, కార్య దర్శులు రాడపాక జ్యోతి, సంయుక్త రవీందర్, టిఎస్ యుటిఎఫ్ జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు బల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి స్వల్పంగా పెరిగిన కేటాయింపులు

## ఆహ్వానిస్తున్నాం : టిఎస్ యుటిఎఫ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటా యింపులు గతం కంటే పెరగడాన్ని టిఎస్ యుటిఎఫ్ పక్షాన ఆహ్వానిస్తున్నామని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భువనేశ్వర్ పేర్కొన్నారు. 275891 కోట్ల బడ్జెట్‌లో 21389 కోట్లు విద్యారంగానికి కేటాయించారు.ఇది 7.75 శాతం గత సంవత్సరం 6.7 శాతం మాత్రమే కేటా యించారు. పాఠశాల విద్యకు 17931.42 కోట్లు (గత సం.16092 కోట్లు) ఉన్నత విద్యకు 2959.10 కోట్లు (3001 కోట్లు).సాంకేతిక విద్యకు 487.64కోట్లు కేటాయించార న్నారు. మొత్తంగా విద్యారంగానికి కేటాయింపులు పెరిగిన ప్పటికీ కాంగ్రెష్ మానిఫెస్టోలో పేర్కొ న్నట్లుగా 15 శాతం కేటాయించలేకపోయారని పేర్కొ న్నారు. ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మా ణానికి నిధులు కేటాయించడం హర్షణీ యమని,మెగా డియస్సీ నిర్వ హించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని పాఠ శాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేస్తా మని నిర్ణయించడం ముదావహం.ప్రతి మండ లంలో అత్యా ధునిక సౌకర్యాలు, అంత ర్జాతీయ ప్రమా ణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500 కోట్లు ప్రతిపాదించారు.ఈ పాఠశాలలు మండ లానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతి పదికన అవసరమైన చోట అదనంగా ఏర్పాటు చేయాలని,ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్‌గా మార్చి అభివృద్ధి చేయాలని సూచిస్తున్నామన్నారు.

# కాంగ్రెస్‌లో మొదలైన చేరికల పర్వం

*పాలకుర్తి, ప్రభాత వార్త:*

పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది. నిన్న...మొన్నటి వరకు ఆచితూచి అడుగులు వేసినటువంటి బిఆర్ఎస్ నాయకులు తమ పదవీకాలం ముగియడంతో కాంగ్రెస్ పార్టీలో ఆరంగ్రేటం చేసేందుకు మార్గాన్ని సుఖమయం చేసుకుంటున్నారు. తాజాగా మండలానికి చెందిన సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మల్లెత్తుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం శాసన సభ్యులు మాక్కన్ సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ వ్యవహారం మండ లంలో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో మరింత చర్చకు దారి తీసింది. మొన్నటి వరకు రామగుండం శాసన సభ్యుల చేరికల పర్వం పై స్పష్టత ఇవ్వక పోవడంతో బిఆర్ఎస్ నాయకులు సందిగ్ధంలో పడ్డారు. ఇదే దారిలో మరి కొంత మంది బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ కండు వాలు కప్పుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేరిక పర్వం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యంత భారీ మెజార్టీతో విజయం సాధించారు. రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ తనదైన గుర్తింపును తీసుకొచ్చుకున్నది. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిలబెట్టుకునేందుకు ప్రయ త్నాలు చేస్తుంది. ఈ క్రమంలోనే మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేరికల పట్ల కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసు కుంటున్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి, పాలకవర్గానికి సన్మానం

*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*

ఎదురుగట్ల గ్రామంలో గోస్కుల రవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గానికి, ఆ గ్రామంలో నలుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటి తహశీల్ధార్ లీలారాణి, గ్రామ కార్యదర్శి శ్యామల, స్థానిక ఎంపిటిసి వెల్మ నరసవ్వ, బాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మైసయ్య, లచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పొన్న మహేష్, వార్డు మెంబర్లు ఎగుర్ల శ్రీనివాస్, బండారి లతా శ్రీనివాస్, లింగంపల్లి జానకి హనుమాన్లు, సోమినేని రాజేంద్ర ప్రసాద్, గ్రామంలోని కుల పెద్దలు లచ్చిరెడ్డి, కొమురయ్య, షేక్ అహ్మద్, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళ సంఘాల సిఏ పొన్నం నందని, మహిళ లీడర్ మేఘన, ఉద్యోగాలు సాధించిన లక్కాకుల గణేష్, కోడం గంగరాజు, ఎగుర్ల మధు, మాటేటి లావణ్య లను ఘనంగా సన్మా నించారు. ఈ కార్య క్రమంలో గ్రామ స్థులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.



# పోత్కపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు

*ఓదెల, ప్రభాత వార్త:*



వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్య క్రమ వైద్య సిబ్బంది అనీ మియా ముక్త్ తెలంగాణ కార్యక్ర మంలో భాగంగా ఓదెల మండలంలోని పోత్కపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఇందులో రక్త హీనత గల విద్యార్థులను గుర్తించి తగు సూచనలతో పాటు సరైనా పౌష్టికాహార ఆవశ్యకతను తెలుపుతూ రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని రక్తహీనత నివారణ గురించి అవగాహన కల్పిస్తూ చికిత్సలో భాగంగా ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బియస్‌కె వైద్యాధికారులు డాక్టర్ చక్రధర్, డాక్టర్ సృజన, ఏఎన్ఎం అనూష, ఫార్మాసిస్ట్ అఫ్సాన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# టియుడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌కు యాదవ సంఘం సన్మానం

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

తెలంగాణ ఆల్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం నుంచి ఇటీవల నియమితులైన నక్క లక్ష్మణ్ యాదవ్‌ను వెల్గటూర్ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో పలువురు యాదవులు వెల్గటూర్‌లో శనివారం శాలు వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పత్రికా రంగంలో మరింత అత్యున్నత పదవులు అందుకోవాలని వారందరూ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు మాచర్ల రాజేంధర్ యాదవ్,యూత్ అధ్యక్షులు రాపక మహేంధర్ యాదవ్,ఉపాధ్యాక్షులు యాగండ్ల గంగయ్యయాదవ్,ముక్కాట్రావ్‌పేట మాజీ సర్పంచ్ యాగండ్ల తిరుపతి, కుమ్మరి పల్లె మాజీ ఉపసర్పంచ్ ముచ్చర్ల తిరుపతి, రవికుమార్, కిషన్‌రావుపేట యాదవ సంఘం ఉపాద్యాక్షులు సమ్మెట బాపురాజు, నగేష్,జక్కుల లక్ష్మణ్‌కుమార్,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పివికి భారతరత్న పట్ల హర్షం



*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

మాజీ ప్రధానమంత్రి బహుభాషా కోవిందుడు, సాహితీ శిఖరం పివి నర్సింహారావుకు భారత ప్రభుత్వం భారత రత్న బిరుదు పట్ల తెలుగు సాహిత్య రంగానికి విశేష ప్రాచుర్యం లభించిందని ఇది ప్రపంచ సాహి త్యానికి గర్వ కారణమని కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు అన్నారు.ఈ అవార్డు పట్ల జగిత్యాలకు చెందిన ప్రముఖ కవయిత్రిలు మద్దెల సరోజన, అయిత అనిత,కటుకం కవిత,ఉజగిరి జమున,కల్లపల్లి సరళ, లక్కారాజు శ్రీలక్ష్మి,ములస్తం లావణ్య,ఓదెల గంగాధర్,మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్,మల్లారపు రాజు తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థిని వైష్ణవి రాష్ట్రస్థాయికి ఎంపిక

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*




శ్రీ చైతన్య హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని ఎం.వైష్ణవి 2024 నేషనల్ సైన్స్ ఫెయిర్‌లో పాట పాడటానికి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎంపికైంది.ఈ విజయంతో విద్యా ర్థిని వైష్ణవిని స్కూల్ డైరెక్టర్ గోవర్ధ న్‌రెడ్డి,కరస్పాండెంట్ గంగారెడ్డి, ప్రిన్సి పల్ గంగాధర్,వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి,గైడ్ నర్సయ్య,ఇతర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# భక్తి శ్రద్దలతో పోచమ్మ తల్లికి చలి బోనాలు

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని చిలుకవాడలో చెరువు కట్ట వద్ద గల వరాల పోచమ్మ తల్లికి శనివారం భక్తులు భక్తి శ్రద్దలతో చలి బోనాలు సమర్పించారు.తెల్లవారు జామున నుండి భక్తులు పోచమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు సంకోజి లింగ మూర్తి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.భక్తులు పోచ మ్మకు చలిబోనాలు సమర్పిస్తే కోరిన కోర్కెలు నెరవేరు తాయన్నారు. ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయని వివరించారు.



# బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయం

**-టిజియుఎస్ జిల్లా అధ్యక్షుడు నునావత్‌రాజు**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం ప్రవేశపెట్టిన ఒటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు గతం కంటే ఇప్పుడు పెరగటాన్ని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుఎస్ జిల్లా అధ్యక్షుడు నునావత్‌రాజు జగిత్యాల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నట్లు శనివారం ఒక ప్రటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 275891 కోట్ల బడ్జెట్‌లో 21389 కోట్లు 7.75శాతం విద్యారంగానికి కేటాయించగా గత సం. 6.7శాతం మాత్రమే కేటాయించారాన్నారు. పాఠశాల విద్యకు 17931.42 కోట్లు, గత సం.16092 కోట్లు, ఉన్నత విద్యకు 2959.10 కోట్లు, 3001 కోట్లు, సాంకేతిక విద్యకు 487.64 కోట్లు కేటాయించారాని మొత్తం విద్య రంగానికి కేటాంపులు పెరిగినప్పటికి కాంగ్రెస్ మెనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా 15శాతం కేటాయించ లేకపో యారాని తెలిపారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షణీయమని మెగా డిఎస్సి నిర్వహించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని పాఠశాలలలో



డిజిటల్ క్లాస్‌రూంల ఏర్పాటు చేస్తామని నిర్ణయించడం, ప్రతి మండలంలో అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటులకు రూ.500 కోట్లు ప్రతిపాదన మంచి నిర్ణయమని, ఈ పాఠశాలలు మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపాదికన అవసరమైన చోట అదనంగా ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్‌గా మార్చి అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇప్పిడిస్తున్న ఐదు శాతం ఐఆర్ మరో25శాతం కలిపి 30శాతం ఇవ్వాలని ప్రభుత్వంను కోరారు.



## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ.3లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణం పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి రాజు, పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బోగ గంగాధర్, పిడుగు తిరుపతిరెడ్డి, జావిడి రవి, ఇల్లెందుల రాజు, బండి ప్రశాంత్, పుప్పాల గంగాధర్, కోరం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పహారం కోసం విరాళం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మండలంలోని సాతారం జడ్పిహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళలలో ప్రత్యేక తరగతుల దృష్టా ్య అల్పహారం అందించడానికి గ్రామానికి చెందిన గండ్ర దీక్షిత్‌రావు రూ.10వేలను విరాళంగా శనివారం పాఠశాల హెచ్ఎం ఎన్.శ్రీహారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, విడిసి చైర్మెన్ పోతర్ల ప్రవీన్, గ్రామాభివృద్ధి కమిటి నాయకులు జంబుక రమేష్, రాజరెడ్డి, సభ్యులు, ఎస్ఎంసి తాజా మాజీ చైర్మెన్ ఒడ్డె లత శేషు, శాంతయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలను పరిశీలించిన అధికారులు, నాయకులు



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ మండల కేంద్రంలోని దుబ్బగట్టు ప్రాంతంలోని స్మశాన వాటికను మల్లాపూర్ స్పెషల్ అధికారి, తహసీల్దార్ వీర్‌సింగ్, మాజీ జడ్పిటిసి జలపతిరెడ్డిలు శనివారం పరిశీలించారు. అనంతరం ప్రత్యేక అధికారి వీర్‌సింగ్ మాట్లాడుతూ స్మశాన వాటికను చదును చేసి అందులో ఉన్న బండలను తొలగించి చుట్టూ ప్రహరీ నిర్మాణంలో పాటు మహిళలకు స్నానాల కోసం గదులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే మోడల్ స్కూల్ వద్ద ఉన్న స్మశాన వాటిక వద్ద మంచినీరు లేకపోవడం అలాగే ముళ్ళపొదలు ఏర్పడి ఇబ్బంది ఉండడంతో...వెంటనే చదును చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు. అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి భీమేష్, బీట్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మర్రిపెల్లి మల్లయ్య, ఆనంద్, బండారి రమేష్, రాము, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించాలి

**-మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువులో రాణించాలని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై చిరంజీవిలు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నరేందర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈమేరకు మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ ఇంటర్ విద్య అనేది భవిష్యత్‌కు పునాది అని పెడదోవా పట్టకుండా సమాజంలో పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దన్నారు. ద్విచక్ర




వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్, జ్ఞాపికలను అందజేశారు. కాగా విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్‌లు అంజయ్య, ఆధ్యాపకులు, తదితరులుపాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## వాసవి దేవాలయంలో వైభవంగా లక్ష పుష్పార్చన

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

వైశ్యకుల గురువు హొల్దీపూర్ పీఠాధిపతి శ్రీవామన ఆశ్రమ స్వామిజీ సంకల్పం 102వాసవి దేవాలయాలలో ప్రతి దేవాలయంలో లక్ష పుష్పార్చన మొత్తం కోటి పుష్పార్చన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వాసవి దేవాలయంలో 28వ లక్షపుష్పార్చన కార్యక్రమంను మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం పురోహితులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఆర్యవైశ్య కార్యదర్శి మైలారపు లింబాద్రి, సంఘ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ఆలయం అధ్యక్షుడు చాడ సురేష్, సభ్యులు ఎల్మి రవి, దొంతుల లక్ష్మినారాయణ, కొత్త నవీన్, కోట కిరణ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, జోన్న శ్రీనివాస్, చింత లవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్సై నవీన్




**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ మండల కేంద్రంలోని దుబ్బగుట్ట ప్రాంతంలోని క్రీడా మైదానంలో శనివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై నవీన్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ యువకులకు క్రీడలతో ఆరోగ్యంతో పాటు స్నేహపూర్వక సత్సంబంధాలు పెంపొందుతాయని తెలిపారు. అలాగే యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని మండలస్థాయిలో,జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో క్రీడల్లో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఖితం జీవన్‌రెడ్డి, ఆశోక్, రవి, నరేష్, సుదర్శన్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## బోర్ మోటార్‌ను ప్రారంభించిన ఎంపిపి

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

మండలంలోని డబ్బా గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధుల నుండి రూ.1.35 లక్షలతో మున్నూరు కాపు సంఘంలో బోరు బావిని నిర్మించగా ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి శాంతితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంఠం రమేష్, జాజాల జగన్‌రావు, దెశెట్టి జీవన్, లింగంపల్లి గంగాధర్, పుప్పాల నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మున్నూరుకాపుల కృతజ్ఞతలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయమే ప్రధాన వృత్తి గల మున్నూరుకాపుల కోసం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కకు వినతిపత్రం సమర్పించడం పట్ల తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్‌కుమార్, మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌లు హర్షం వ్యక్తం చేశారు.శనివారం జిల్లాకేంద్రంలో సంఘ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.గతంలో ఉన్నత పదవుల్లో ఉన్న మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులు మున్నూరుకాపులకు ప్రత్యేక కార్పొరేషన్ కోసం కృషి చేయకపోవడాన్ని వారు గుర్తు చేశారు.ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే అయిన వెంటనే అటు బిసి వర్గాల,ఇటు మున్నూరుకాపుల అభివృద్ధి కోసం కృషి చేయడం పట్ల ఆది శ్రీనివాస్‌కు తమ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.మున్నూరుకాపులకు వృత్తిపరంగా అవసరాలకు,యువత అభివృద్ధికి కార్పొరేషన్ అత్యవసరమన్నారు.జనాభాలో 40 శాతం పైగా ఉన్న మున్నూరుకాపులను బిసి ఏ గ్రూప్‌లో చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమ సంఘాలు కోరుతున్నాయన్నారు.శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో బిసిల సంక్షేమం కోసం రూ.8000 కోట్లు,ఆరు గ్యారెంటీల కోసం 53 వేల 196 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు.మాజీ ఎమ్మెల్యే,బడుగు,బలహీనవర్గాల బాపుగా పిలువబడిన కొమెరెడ్డి రాములు కాంస్య విగ్రహాన్ని రవీంద్ర భారతి కూడలిలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం ఉపాధ్యాక్షులు చిలుక రమేష్,మున్నూరుకాపు యువజన సంక్షేమం సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేంధర్,జిల్లాఅధ్యక్షుడు బండారి విజయ్, ప్రధాన కార్యదర్శి న్యాయవాది క్యాస రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు వొడ్నాల జగన్, నాయకులు పుప్పాల కిశోర్‌కుమార్,పుప్పాల నర్సింగారావు, చిందం మనోహర్‌పటేల్, వొడ్నాల వెంకటేశం, గంగం జలజ, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైద్రాబాద్‌లో అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో అనంతరం ముఖ్యమంత్రిని ఆయన కలిసి చొప్పదండి నియోజకవర్గం లోని సమస్యలను వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

**ముత్తారం, ప్రభాతవార్త:** జాతీయ రహదారి నెంబర్ 163జి నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. లక్కారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో లక్కారం గ్రామంలో భూసేకరణ సంబంధించి విచారణ నిర్వహించారు. ఈ సమావేవంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్‌సిటి ఎన్ఎ ఆర్ఆర్ 2013 చట్ట ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. మావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డీఓ సమాధానంతో నివృత్తి చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, తహశీల్దార్ రాజేశ్వరీ, మాజీ సర్పంచ్ లలిత చంద్రమొగిలి, ఎంపీటిసి తిరుమల తిరుపతి, ఆర్ఐ శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.



## గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


### - ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణకు చెందిన చాలా మంది నిరుద్యోగ యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారని వారికోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం సిఎంకు లేఖ అందించారు.ఉపాధి కోసం గల్ఫ్ నిజానికి అవిభక్త ఏపిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపయోగించింది మరణించిన కుటుంబాలకు లక్ష ఎక్స్‌గ్రేషియా వంటి కొన్ని సంక్షేమ చర్యలు తీసుకోవాలని కోరారు.గల్ఫ్‌లో మరణించిన మృతదేహాలను శంషాబాద్ విమానాశ్రయం నుండి తీసుకెళ్లడానికి అంబులెన్స్ సేవలను అందించడంతో పాటు,తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తినట్లు తెలిపారు.తెలంగాణ ఏర్పాటుతో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాల నుండి గల్ఫ్‌ను బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని లేఖలో ఆరోపించారు.కానీ ఈ తరుణంలో గల్ఫ్ ఎన్ఆర్ఐ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని చెబుతూ సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు సంక్షేమ బోర్డు,గల్ఫ్ ఎన్నారైల పిర్యాదులను వినోద్‌రెడ్డి ఇతర సభ్యులను మీ దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు ఎన్నారై కుటుంబాల్లో విశ్వాసాన్ని సృష్టించే పరిస్థితుల్లో గల్ఫ్ కోసం ప్రాతినిధ్యం వహించారని,త్వరలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఎంకు జీవన్‌రెడ్డి సూచించారు.

# మోడీ సర్కార్‌తోనే దేశం సుభిక్షం : ఎంపీ బండి సంజయ్

### - మేడిపల్లి మండలంలో సంజయ్ యాత్ర



**మేడిపల్లి, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి మోదీ, బీజేపీ ప్రభుత్వంతోనే దేశం సుభిక్షంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తెలంగాణలో భారీ మెజార్టీ తేవడమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త ముందుకు సాగాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మేడిపల్లి మండలంలోఎంపీ సంజయ్ ప్రజాహిత యాత్ర ప్రారంభించారు. గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజలకు అభివాదం తెలుపుతూ వారి సమస్యలపై ఆరా తీస్తూ ముందుకు సాగారు. ప్రజాహిత ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బడ్జెట్‌పై స ్పందించారు. ఇన్నేళ్లు కాం గ్రెస్ పార్టీ అయోధ్యను రాజకీయం కోసమే వాడుకుందని హిందువులకు చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రూ. 5లక్షల కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయని, బడ్జెట్‌లో మాత్రం రూ.53వేల కోట్లు మాత్రమే కేటాయించడం విడ్డూరమన్నారు. బడ్జెట్ సాక్షిగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయలేదని చేతులెత్తేసిందన్నారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఆర్థికసాయం హామీపై బడ్జెట్‌లో ఊసే లేదన్నారు. బీసీలను సైతం దారుణంగా వంచించిందన్నారు. ఏటా బీసీ సంక్షేమానికి రూ. 20వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం రూ. 8వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సైతం బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నరేంద్రమోదీ ఓబీసీ కాదంటూ హేళన చేస్తున్న రాహుల్‌గాంధీది అసలు ఏ కులమో, ఏ మతమో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. బండి సంజయ్‌కు అండగా శ్రీరాముడు, నరేంద్రమోదీ ఉన్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల పక్షాన రజాకార్ల పార్టీ రాక్షసులున్నారని ఎద్దేవా చేశారు. రామరాజ్యం కావాలో.. రాక్షసుల రాజ్యం కావాలో ఆలోచించాలని ప్రజలను కోరారు. కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసమే తన జీవితాన్ని ధారపోశానని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం విహారయాత్రకు వెళ్లినట్లుగా అప్పుడప్పుడు వచ్చిపోతూ తనపై విమర్శలు చేయడం సిద్గ చేటన్నారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి ఏం చేశాడో, నరేంద్రమోదీ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి ఎన్నిక నిధులు కేటాయించిందో, ప్రజల సంక్షేమం కోసం ఎన్ని పథకాలను అమలు చేస్తుందే చెప్పిందుకే ప్రజాహిత యాత్ర చేపట్టినట్లు చెప్పారు. పీవి.నర్సింహారావును దారుణంగా వంచించిన పార్టీ కాంగ్రెసని, పీవి చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్యక్రియలు కూడా జరపని నీచమైన పార్టీ కాంగ్రెస్‌యన్నారు. పీవీ కాంగ్రెస్ వాడైనప్పటికీ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి భారతరత్న పురస్కారం ఇచ్చిన ఘనత బీజేపీదేయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ క్యాతం దశవరెడ్డి, సర్పంచ్‌లు క్యాతం వరలక్ష్మి, మహేందర్, మామిడి సత్తమ్మ, ధర్మారెడ్డి, జగన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బీజేపీ నాయకులు మకిలీ ఇజ్రాయిల్, జగపతిరెడ్డి, భీమవరం, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయం గోపురాల శుద్ధి

**వేములవాడ, ప్రభాతవార్త:** సిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం గోపురాలను శనివారం శుద్ధి చేశారు. మార్చి 8వ తేదీన జరిగే మహాశివరాత్రి జాతర ఉండటంతో ఫైర్ ఇంజన్ సహాయంతో క్యూలైన్లు, గోపురాలను, ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు.



# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం





## – కల్యాణానికి భారీగా హాజరైన భక్తులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో మాఘ అమావాస్యను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల (రాముని బండ) కల్యాణ జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల, వేలాది భక్తుల మధ్య రాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి ఆయా గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. 1996-97 ఎస్ఎస్‌సి బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన అతిథులను ఆలయ కమిటీ నిర్వహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సీతారాముని కల్యాణ మహోత్సవానికి హాజరైన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డి దంపతులు, మాజీ పవర్ లూమ్ టెక్స్‌టైల్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రాంమోహన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల పరుశ రాం, బొబ్బల మల్లేశం, గుగ్గిల శ్రీకాంత్, కెటిఆర్ పిఎ గన్ రాజ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దుబ్బాక రమేష్, మాజీ సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడి , ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపు పట్ల మహిళలు పాదయాత్ర

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన మహిళలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శనివారం పాదయాత్ర చేశారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందితే రాజన్న క్షేత్రానికి పాదయాత్ర చేస్తామని మహిళలు రాజన్నకు మొక్కారు. 30 మంది మహిళలు శనివారం ఉదయం కట్టలింగంపేట గ్రామం నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర చేసి, రాజన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. ఇప్పటికే కట్ట లింగంపేట గ్రామంలో గ్రామస్తులు ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 30 మంది మహిళలు 20 కిలోమీటర్ల పాదయాత్ర చేసి, రాజన్నకు మొక్కులు చెల్లించుకోవడం పట్ల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కట్టలింగంపేట మహిళలను అభినందించారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.

ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ అన్నారు. సమ్మె నోటీసును మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న విధానాలకు కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు అంగన్‌వాడీ కార్మికుల లాగా నిత్యవసర సరుకులు ప్రభుత్వమే పంపిణీ చేసి, నెలకు 26వేల వేతనం ఇవ్వాలని అన్నారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు అనుకూలమైన చట్టాలను తీసుకు రావాలని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు, రైతు కూలీలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వహకులు మర్రి విజయ, లింగంపల్లి లక్ష్మి, భాగ్య, నర్సవ్వ, రాజవ్వ, ఎల్లవ్వ, పిట్టల లక్ష్మి, రేణుక, రైతులు పాల్గొన్నారు.



## ప్రజా రంజక బడ్జెట్

### – కాంగ్రెస్ సీనియర్ నేత బొజ్జ మల్లేశం

చందుర్తి, ప్రభాతవార్త.



శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని చందుర్తి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వేములవాడ నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ బొజ్జ మల్లేశం అన్నారు. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. ముఖ్యంగా రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. అలాగే విద్య, వైద్యం, ఉపాధి కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దోహదపడే విధంగా ఉందని అన్నారు. వీటితోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం అభినందనీయమని అన్నారు.

## ఘనంగా శ్రీవాణి కళాశాల వార్షికోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక సాయిరాం గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లు విద్యార్థులు కలలు కని ఆ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్, డైరెక్టర్ రేకులపల్లి సుష్మా శశాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి కళావాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. కళాశాల టాపర్లకు, స్టేట్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ నానా హంగామా చేశారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 24 నుంచి 27 వరకు టెక్నికల్ సర్టిఫికేట్ కోర్స్ పరీక్షల నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

టెక్నికల్ సర్టిఫికేట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో టిటిసి డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం) నందు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండు పూటలా హాయ్యర్, లోయర్ గ్రేడ్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షలకు హాజరు కావాలని డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యవతకు క్రికెట్ కిట్ల పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త.** చందుర్తి మండల కేంద్ర యువతకు శ్రీ లక్ష్మి సూపర్ మార్కెట్ యాజమాని బాసెట్టి భాస్కర్ క్రికెట్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో మరింత రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో ఉంటా

ముస్తాబాద్, ప్రభాతవార్త.ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం ప్రారంభించారు. రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, నిత్యం తాను అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో నామాపూర్ మాజీ ఎంపిటిసి సుధాకర్ రావు, రాంరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, రైతులు, సెస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు మొండి చేయి

**– బడ్జెట్‌పై స్పందించిన ఆకులస్వామి వివేక్ పటేల్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటి సారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-24ను ప్రవేశ పెట్టిందని, ఈ బడ్జెట్‌లో బిసిలకు మొండి చేయి చూపించారని బిసి సంఘం జాతీయ నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర అధ్యక్షులు, జెఎన్‌టియు హెచ్ జాక్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మూడు నెలల కాలానికి కేటాయింపులు ఉన్నా పూర్తి నెలలకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని, రూ.2.75లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని, బిసి సంక్షేమం మరిచిన



ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం 20వేల కోట్లను బిసిల సంక్షేమం కోసం కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మొండి చేయి చూపించిందని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే పేరు మీద బిసిలకు సబ్ ప్లాన్ తీసుకొచ్చి చట్టబద్ధత తీసుకొస్తానని చెప్పిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 56శాతం ఉన్నటువంటి బిసిలకు కనీసం మూడు శాతం కూడా బట్జెట్ కేటాయించలేదని, బిసిలకు ఎద్ద ఎత్తున అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# పెద్దకల్వలలో విఓ మీటింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దకల్వలలో విఓ మీటింగ్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సాధికారత కేంద్రం నుంచి జెండర్ స్పెషలిస్ట్ సుచిత, స్వప్న హాజరై మాట్లాడారు. బేటీ బచావో, బేటీ పడావో ముఖ్య ఉద్దేశం, లింగ వివక్షత, బ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్ నెంబర్, పోషక ఆహారాలు, పిసి అండ్ పిఎన్‌డిటి, చైల్డ్ మ్యారేజీ యాక్ట్, పోక్సో చట్టం, సఖీ సేవలు తదితర వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సిఎ స్వరూప, విఓ ప్రెసిడెంట్స్, విఓఎలు ఉన్నారు.

# పివికి భారత రత్నతో సముచిత స్థానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

భారత దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహా రావుకు భారత రత్నతో సముచిత స్థానం లభించిందనికాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ కొలిపాక సుజాత అన్నారు. పివి నరసింహ రావుకు భారత రత్న పురస్కారం రావడం పట్ల స్వాగతిస్తూ గోదావరిఖని చౌరస్తాలో గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పివి చిత్ర పటానికకి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత రత్న పివి నర్సింహ రావు అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనలో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, బొమ్మక రాజేష్, కొలిపాక మల్లయ్య, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, కళ్యాణి సింహాచలం, గట్ల రమేష్, మాలెం మధు, అనుమ సత్యనారాయణ, ఎండి.యాకుబ్, నజీమోద్దిన్, కౌటం సతీష్, పంజా శ్రీనివాస్, కుడిదెల శివ, ఆదేపు రవి, శిశ శంకర్ బాబు, ఉదయ్ రాజ్, గడ్డం



శేఖర్, ఫజల్, కనకలక్ష్మి, చెరుకు శంకర్, రామరాజు, దాముక పవన్, కుంట సది, కంకణాల రాజు, మద్దెల శ్రీనివాస్, చంద్రమోహన్, అల్లి శంకర్, కనకలక్ష్మి, ప్రత్యూష, మమత, రాజు లక్కి, లక్ష్మణ్, దీపక్, చారి, వసంత్, రాంకీ తదితరులున్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం సమ్మె

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయ ప్రదం చేయాలని గోదావరిఖని సిఐటియు ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.విశ్వనాథ్, టిఎన్‌టియుసి నాయకులు కంది చంద్రయ్య, ఐఎఫ్‌టియు నాయకులు జి.సత్యనారాయణ రెడ్డి, ఎఐఎఫ్‌టియు నాయకులు రాములు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ మాట్లాడారు. లేబర్ కోడ్స్ రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం ఈ నెల 16న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల జిల్లా నాయకులు ఎన్.బిక్షపతి, తోకల రమేష్, జనగామ రాజయ్య, రత్నకుమార్ తదితరులున్నారు.

# కేకే సమక్షంలో కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నాయకుల చేరిక

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నామాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చీకోటి నర్సింలు, ఉపాధ్యక్షుడు గొడుగు శేఖర్, మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు గొడుగు శంకర్, వీరితోపాటు పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దికుంట రాములు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ టౌన్ అధ్యక్షులు గజ్జెల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, రంజన్ నరేష్, డిష్ మోహన్ రెడ్డి, తుపాకుల శ్రీనివాస్, గుడ్ల బాలరాజు, గాంత రాజు, దాకూరి మహేందర్, దికొండ దశరథం, చందు, రామచంద్రం తదితరులున్నారు.

# జాతీయ పోటీలకు జిల్లా క్రీడాకారుడు మనోజ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 16 నుంచి 18 వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు జిల్లాకు చెందిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాకారుడు మనోజ్ ఎంపికయ్యాడని ఎంఇఓ సురేంద్ర కుమార్ తెలిపారు. గత నెల పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఎంపిక పోటీల్లో మనోజ్ హడ్డిల్స్ పరుగు పందెంలో గెలుపొంది జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. జాతీయ పోటీలకు ఎంపికైన మనోజ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఓ సురేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆర్‌సిఓఎ క్లబ్‌లో మల్టీడిపార్ట్‌మెంట్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిడికె సిఎస్‌పి, ఏరియా వర్క్‌షాప్, ఆసుపత్రి ఉద్యోగులకు స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశాలు వారం రోజులుగా నిర్వహించిన ఆర్‌సిఓఎ క్లబ్‌లో ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించి, వివిధ అంశాలపై వివరించారు. సమావేశంలో అన్ని డిపార్ట్‌మెంట్‌ల, అన్ని షిఫ్ట్‌ల సూపర్ వైజర్లకు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిటీ అధికారులు ఎజిఎం పర్సనల్



లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, అధికారులు రాజన్న, శ్రవణ్ కుమార్, దాసరి శ్రీనివాస్, మదన్ మోహన్, ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, మెనేజర్ రమేష్‌బాబు, శివ నారాయణ, నాగేశ్వర్ రావు, సారంగపాణి, పద్మ, క్రాంతి తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ పాలక వర్గం, కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందిన వారికి సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అదే గ్రామానికి చెందిన నలుగురిని శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మంచిగా కష్టపడి చదివి ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాలను సాధించి, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ తహశీల్దార్ లీలారాణి, గ్రామ కార్యదర్శి శ్యామల, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి డాటా నమోదు ను పరిశీలించిన ఆర్డీవో మధుమోహన్

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో 6 గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టిన విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగా ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మహాలక్ష్మి పథకం పేరిట 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ మేరకు శనివారం లబ్ధిదారుల డాటా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా పెట్టుకున్న దరఖాస్తుదారుల ఇంటింటి తిరిగి గ్యాస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కస్టమర్ నెంబర్, గ్యాస్ కంపెనీ నెంబర్ తీసుకుని వారి వివరాలు సేకరిస్తుండగా పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సంబంధిత అధికారులకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల డాటాను నమోదు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. యాకన్న, ఆర్ఐ బి. రాజేందర్,



గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ టి. మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ బడ్జెట్ పై హర్షం

ఓదెల, ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన ప్రజా ప్రభుత్వ బడ్జెట్ ను హర్షిస్తూ ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.... 2024 - 25 కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రజా బడ్జెట్ లో 275891 కోట్లు. అందులో రైతుల కోసం వ్యవసాయ శాఖకు 19746 కోట్లు భారీ బడ్జెట్ కేటాయించినందుకు రైతులు సంతోష పడుతున్నారని అన్నారు. తెలంగాణ లో ప్రజలకు అనుగుణంగా భారీ బడ్జెట్ కు కృషి చేసిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి భట్టి విక్రమార్క, మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కి పెద్దపల్లి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ



మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి వీరవేణి శంకర్, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగపూరి రవి, కర్రె లక్ష్మారెడ్డి, సుమల సంపత్, పెండ్యాల సదయ్య, గుజ్జుల పోశాలు, వీరవేణి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్

పెద్దపల్లి, ప్రభాతవార్త.
జంక్ ఫుడ్ వద్దు ఇంటి వంట ముద్దు అనే నినాదంతో అప్పన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు వివిధ రకాల వంటకాలను తీసుకు వచ్చారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, విద్యార్థులు ఇంటి వంటకాలను మాత్రమే తీసుకోవలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం



అరుణ, ప్రధానోపాధ్యాయులు జితేందర్, హుస్సేన్, రామచంద్రారెడ్డి, పిఈటి శ్రీధర్, సిఆర్‌పి తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

**కెకె సమక్షంలో సంత్ సేవాలాల్ సేవా సమితి నాయకులు చేరిక**

గంభీరావుపేట, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు మరియు ఉద్యోగ కల్పనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జగదాంబ తండాకు చెందిన సంత్ సేవాలాల్ సేవా సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్, ఆలిండియా బంజార సేవ్ సంఘం మండల అధ్యక్షులు అజ్మీరా భాస్కర్ తన అనుచరులతో కలిసి కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి కేసీఆర్ ప్రభుత్వం మాటలకే పరిమితమయిందని



ఆరోపించారు. రాష్ట్రంలోని ఎస్టీలంతా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలోని ఎస్టీలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందుకు చేరికలే ఇందుకు ఉదాహరణ అని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బదావత్ వర్ధన్, దర్సింగ్, చంద్ నాయక్, శ్రీరామ్, అజ్మీర సురేష్, మూడ్ భాస్కర్ మోతీరామ్‌లున్నారు. ఇట్టి కార్యక్రమంలో తండా గ్రామశాఖ అధ్యక్షులు విఠల్ నాయక్, బలరాంరెడ్డి, సాయిరెడ్డి, కొండం బాల్‌రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం సభ్యులు లాల్య నాయక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకే వన్నె తెచ్చిన కొండూరు

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు తెలంగాణకు వన్నె తెచ్చారు. దేశంలోని ప్రధాన సంస్థలైన ఎన్‌సీడీసీ (నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) మరియు బీఐఆర్‌డీ ( బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ) యొక్క పాలక మండలి సభ్యులుగా నియమించబడ్డారు. నాబార్డ్ యొక్క ఆధ్వర్యంలోని ఒక ప్రధాన సంస్థగా పేరుగాంచిన బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (బీఐఆర్‌డీ), గ్రామీణ ప్రాంతీయ బ్యాంకులు (ఆర్ఆర్‌బీ)లు సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు మరియు ఇతర కీలకమైన గ్రామీణ వ్యవసాయ సంస్థలకు శిక్షణలను అందిస్తూ గ్రామీణాభివృద్ధిలో ఒక మార్గదర్శిగా నిలిచింది. నేషనల్ కో ఆపరేటివ్



డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎన్‌సీడీసీ) ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో వివిధ సహకార కార్యకాపాలను ప్రోత్స హించడానికి మరియు ఆర్థికసహాయం చేయడానికి అంకితమైన ఒక ప్రధాన సంస్థగా పనిచేస్తుంది. భారతదేశంలో సహకార సంఘాలు మరియు సంస్థల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం మరియు సులభతరం చేయడం దీని ప్రాథమిక లక్ష్యం. ఇట్టి అరుదైన అవకాశం నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు దక్కడం ఆయన చేసిన సేవలు, అసాధారణ నాయకత్వాన్ని, భారతదేశంలో సహకార అభివృద్ధిని పెంపొందించడంలో ఆయన చేసిన కృషి, ప్రతిభ, అంకిత భావం మరియు అచంచలమైన సేవలను గుర్తించి వరుసగా రెండవ సారి ఆయనకు అరుదైన అవకాశం దక్కడం పట్ల పలువురు హర్షిస్తున్నారు.

## సిఐని కలిసిన పలువురు కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆర్. ప్రకాష్ గౌడ్‌ను పలువురు కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శాలువా కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్త సుధాకర్ గౌడ్, నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, పెద్ది శంకర్, మునిగాల రాజేందర్, చుప్ప శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, భక్తు కుమార్, కళ్యాణం శ్రీనివాస్, వలీఖాన్, జహంగీర్, నూనె శేఖర్, వద్దూరి శ్యాం, గుండేటి విజయ్, భక్తు మల్లయ్య, ఆకుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష

చొప్పదండి ప్రభాతవార్త:



జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి 11 వ తరగతిలో పరిమిత సీట్లకై నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు నవోదయ ప్రిన్సిపాల్ పి. మంగతాయరు తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశానికి గాను 1745 మంది దరఖాస్తులు చేసుకోగా 1023 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 722 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు 11వ తరగతిలో 1144దరఖాస్తులు చేసుకోగా 769 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. 375 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన పరీక్షలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

## ఘనంగా పాత శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ నాయకులు పాత శ్రీనివాస్ జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం 100 మంది రైతులకు కూలీలకు, హమాలీ కార్మికులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూస రాము, కొల్లూరి ఆంజనేయులు, కొల్లూరి జితేందర్, కొత్తపల్లి మల్లేశం, నలుమాచు శివానందం, పెద్ది లక్ష్మీకాంతం, మామిడి రాజేష్‌పవార్, కొల్లూరి ఆనందం, తొడుపునూరి లక్ష్మయ్య, ఆవునూరి సత్యనారాయణ, రాజు, సిరిపురం రాజు, తాటిపెల్లి శివ,తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల కళాశాలలో స్నేహిత...



తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల కళాలశాలలో శనివారం స్నేహిత కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపాను. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్దులు మంచి అలవాట్లు నేర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పలు సూచనలు చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పాశ్చత్య పోకడలకు విద్యార్దులు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని, ఇంటర్నెట్, సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్దులను కోరారు. విద్యతోనే బంగారు భవిష్యత్ నిర్మించుకోవచ్చని, లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు, ఉపాద్యాయులు విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర మహాసభను విజయవంతం చేయాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

వడ్డెర్లు రాజకీయంగా అర్థికంగా ఎదగాలని జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో హైదరాబాద్‌లో జరిగే వడ్డెర మహాసభ వాల్ పోస్టర్‌లను జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు అధ్వర్యంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు మాట్లాడుతూ వడ్డెర్లు స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్, సర్పంచ్‌లు, జడ్పిటిసి, ఎంపిటిసిలుగా ఎదగాలని అప్పుడే రాజకీయ గుర్తింపు వస్తుందని అన్నారు. మైనింగ్‌లో వడ్డెర్లకు రిజర్వేషన్లుఉ కల్పించాలని అన్నారు. కాంట్రాక్ట్‌లో రిజర్వేషన్‌లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే వడ్డెర మహాసభకు జిల్లా వడ్డెర్లులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి జిల్లా అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి వెంకటేశం, తిరుపతి, ఐలయ్య, బాలకృష్ణ, ఎల్లయ్య, లక్ష్మణ్, రజనీకాంత్, దుర్గయ్య, అంజి, అంజయ్య, రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శివభక్త మార్కండేయ స్వామి శోభయాత్ర విజయవంతం చేయాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని శివభక్త మార్కండేయ స్వామి శోభయాత్రను ప్రజలు పద్మశాలి కుల బాంధవులందరు పాల్గొని విజయవంత చేయాలని అన్నారు. పట్టణంలోని పద్మశాలి సంఘం కార్యలయంలో శివభక్తి మార్కండేయ శోభయాత్ర కరపత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ అవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ నెల 12 సోమవారం మర్కండేయ శోభయాత్ర సాయంత్రం 4గంటలకు నిర్వంహించడం జరుగుతుందని పట్టణ పద్మశాలి సంఘం కులబాంధవులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఉదయం నుండి అలయంలో స్వామి వారికి హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల బాలయ్య, కాముని వనిత, బొల్లి రాంమోహన్, లక్ష్మినారయణ, రవి, తార, గూడురి ప్రవిణ్, రాపల్లి ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ముస్తాబాద్‌లో రాజీవ్ గాంధీ విగ్రహం ముందు శనివారం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్రంలోని బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరుగనున్న ఈ సమ్మెను ప్రజలు, కార్మికులు, రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, ముస్తాబాద్ హమాలీ సంఘం అధ్యక్షుడు హిట్ల రంగయ్య, మండల నాయకులు జక్కుల యాదగిరి, మైపాల్ రాజు, కొన్నూరి రాజు, సునుగురి దేవయ్య, కనకరాజు, బాబు ఉప్పలయ్య, సంజు, ప్రవీణ్, నరేష్, చిలుకల రాజేందర్ తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో సురభి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ నిమ్మ భూపేష్, ఆసుపత్రి నిర్వహకులు పరుశ రాములు మాట్లాడుతూ గ్రామస్తులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి వారు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. సుమారు 800 మంది ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పూర్మాని లింగారెడ్డి దంపతులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, ఎంపిటిసి ప్రసూన నరసయ్య, పంచాయతీ సెక్రటరీ సలీం, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గడ్డం మధూకర్, సురభి ఆసుపత్రి మెనేజ్మెంట్ వెంకటేశ్వర రావు, మార్కెటింగ్ ఇన్‌ఛార్జి చరణ్, సచిన్, రాకేష్ పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా క్యారం పెంటయ్య, ఉపాధ్యక్షులుగా లింగం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా లింగాల జలేందర్, సహాయ కార్యదర్శిగా లింగం సందీప్, కోశాధికారిగా క్యారం శ్రీనివాస్, సలహాదారులుగా లింగాల భూపతి, క్యారం జగత్ కుమార్, గట్టెపల్లి రత్నయ్య, గట్టెపల్లి రమేష్, ఎరవెల్లి రాజనర్సులు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## శ్రీ దుర్గామాతకు కుంకుమ పూజ అభిషేకం



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ స్టేషన్ పక్కన ఉన్న శ్రీ దుర్గామాత ఆలయంలో అమ్మవారికి శనివారం అభిషేకం, కుంకుమ పూజ, ప్రత్యేక ఏర్పాట్లను పురోహితులు రాచర్లకృష్ణమూర్తి శర్మ వైభవంగా చేపట్టారు. శ్రీ దుర్గామాత ఆలయంలో ఆలయ కమిటీ వారు మొదటి వార్షికోత్సవం సందర్భంగా పాల్గొన్న భక్త కోటికి తీర్థ ప్రసాదం, అన్నప్రసాదం వితరణ చేశారు. శ్రీదుర్గామాతను ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపిటిసి ఎనగందుల అనసూయ నర్సింలు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, మెగి నర్సయ్య శ్రీ లక్ష్మి కేశవ పెరుమాళ్ల ఆంజనేయ స్వామి ఆలయం అధ్యక్షులు పారిపల్లి రామిరెడ్డి, రావుల ఎల్లారెడ్డి దర్శించుకున్నారు. వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంది కిషన్, దుంపెన రమేష్, బాల్ రెడ్డి, రావుల లింగారెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, శ్రీదుర్గామాత ఆలయ కమిటీ మహిళా సభ్యులు తదితరులు పాల్గొని వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

సారంపల్లి గ్రామంలో యువకులకు మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్యతోపాటు క్రీడల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడాకారులతో అంతయ్య క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన

రామగిరి-ప్రభాతవార్త

రామయ్యపల్లె గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు, ఎస్ఐ రవిప్రసాద్ ఆద్వర్యంలో పోలీస్ కళాబృందం నృత్య కళాప్రదర్శన నిర్వహించింది. అసాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు, షీ టీమ్స్ ఉపయోగం, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, డయాల్ 100, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేదింపులు, సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, షీ టీమ్స్ అభయ యాప్. వివిధ చట్టాల గురించి ఇతర రుగ్మతల పట్ల గ్రామీణ ప్రజలను ఆటా, పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి తెలిపినట్లయితే వెంటనే పరిష్కారం చేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో ప్రజా యుద్దనౌక గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ నిర్వహించనున్నట్లు పూలే అంబేడ్కర్ జ్ఞాన వేదిక వ్యవస్థాపకులు సామాజిక తెలంగాణ ధూంధాం రాష్ట్ర అధ్యక్షుడు మారంపల్లి రవీందర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పీడిత ప్రజల గొంతుక ప్రజా యుద్దనౌక గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ, ఫిబ్రవరి 12సోమవారం రోజున విద్యార్థి మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు అంబేడ్కర్ సంఘాల దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల నరేష్, కాశవత్తుల లక్ష్మీరాజం, యాగండ్ల రమేష్‌గౌడ్, బెజ్జం గంగాధర్, మారంపల్లి శ్రీధర్, శనిగారపు గణేష్, అంబటి రవి, అలీబాబా, మైస ప్రదీప్, కాసారపు సతీష్‌గౌడ్, మామిడిపల్లి గంగాధర్, జంగ రంజిత్, మామిడిపల్లి వెంకట్‌ర్ఘు, అల్లకొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

కోరుట్ల, ప్రభాతవార్త



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా రైతులు కార్మికులు, ఉద్యోగులు ప్రజానికం అందరూ భారత్‌బంద్ పిలుపును జయప్రదం చేయాలని జాయింట్ వామపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె భారత్ బంద్‌కు సన్నాహక జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందన్నారు. ఈ సదస్సులో నేతలు టేకుమల్ల సమ్మయ్య, సుతారి రాములు, ముక్రమ్, చౌదరి, ప్రసాద్, భూమేశ్వర్, కొక్కుల శాంత, రాజేశం, గంగాధర్, లక్ష్మీ, మహేష్, ఉస్మాన్, కిరణ్, దేవదాస్, రాధ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి పెరిగిన ప్రాధాన్యతపై హర్షం

రాయికల్, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం 2024-05ఆర్థిక సంవత్సరానికి గానూ గురువారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యా రంగా నికి కేటాయింపులు గతం కంటే పెరగడాన్ని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పులస్వామియాదవ్ తెలిపారు. 2లక్షల 75వేల 891 కోట్ల బడ్జెట్‌లో 21వేల 389కోరుట్ల, 7.75శాతం విద్యారంగానికి కేటాయించడం, గత సంవత్సరం 6.7శాతం మాత్రమే కేటాయించారన్నారు.

# రాష్ట్ర ఉపన్యాస పోటీలకు ఎంపిక

రాయికల్, ప్రభాతవార్త




జాతీయ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాలలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బొడ్డుపల్లి రక్షిత ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణి తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికయినా రక్షితను, మార్గదర్శనం చేస్తున్న ఉపాధ్యాయుడు బొలెల చిన్నయ్యను సైన్స్ ఉపాధ్యాయులు కల్వకోట కార్తిక్, తోట శంకరయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, మహేష్, తిరుమల, గంగరాజం, శ్రీనివాస్, నర్సయ్యలు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం వారు మూడనమ్మకాలు,ఆత్మహత్యలు నివారణ,రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఏజెంట్‌లు మోసాలు,సైబర్ మోసాలు,నివారణపై అవగాహన,సిసి కెమెరాలు యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఎస్సై మాట్లాడుతూ నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్నిగ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు.సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్తులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం,పోలీస్‌ల తరపున అన్ని విదాల సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని,వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనబడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్‌స్టేషన్‌కు తెలియపరచాలని తెలిపారు.గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకోవద్దని నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలని సూచించారు.మంత్రాలు తంత్రాలు మూడనమ్మకాలు నమ్మవద్దని,గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలుపాలన్నారు.లేదా 100 డయల్‌కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. పోలీస్‌సిబ్బంది, పోలీస్ కళాభృందం సభ్యులు,గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# శ్రీహర్ష సాయి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో అర్ఎంపి,పిఎంపి ల అధ్వర్యంలో శ్రీహర్ష సాయి మల్టి స్పెషలిటి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా వైద్యులు జనరల్ ఫిజిషియన్ నాగరాజు , పిల్లల వైద్యులు రాజ్‌కుమార్ షుగర్ పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ మేరకు బిపి,షుగర్,థైరాయిడ్,పిల్లల పోషకాలపై వాతవరణ మార్పు వలన సంభవించే వ్యాధులపై అవగాహణ కల్పించారు. గ్రామస్తులు వైద్యులను సన్మానించారు. అర్ఎంపి,పిఎంపిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీనివాష్‌పై కత్తితో దాడి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సంగెం గ్రామ వడ్డెర కాలనీలో మంచినీటి పైపులైన్ విషయంపై అల్లెపు శ్రీనివాస్,సురా వెంకటి మధ్య ఘర్షణ జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం వెంకటి ఇంటి ముందు ఉన్న సిసి రోడ్డును తవ్వుతుండాగా మ ఇంటి ముందు ఎందుకు తవ్వుతన్నావని శ్రీనివాస్ ను వెంకటి అడుగగా ఇద్దరి మధ్యల గోడువ పెరుగడంతో అవేశంలో వెంకటి కత్తితో శ్రీనివాష్‌పై దాడి చేయాడంతో గాయాలు కగా కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సిద్ధార్థ స్కూల్ విద్యార్థినీ హర్షిత

కోరుట్ల, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు జిల్లా నుండి 12మంది విద్యార్థులు ఎంపికయ్యారు. చిత్రలేఖనం విభాగం నుండి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనుటకు పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో చదువుతున్న అల్లె హర్షిత ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలాజీ దామోదర్ తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ జిల్లా స్థాయిలో ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున 12మందిని, న్యాయనిర్ణీతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికచేశారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన హర్షితను కరస్పాండెంట్ దామోదర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రవీణ్ నరి ్సంగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన గంగుబాయి అనే మహిళకు రక్తం అత్యావసరమైంది. ఈ విషయాన్ని ల్యాబ్ టెక్నిషియన్ రుద్ర సురేష్, కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు విషయం తెలుపారు. స్పందించిన నాగరాజు పట్టణానికి చెందిన రాధారపు మనోజ్ అనే యువకునిచే రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసిన మనోజ్‌ను డాక్టర్ జీవన్‌కుమార్, ఆస ్పత్రి సిబ్బంది, రోగిబంధువులు



# వరుసు చోరీలు.. భయపడుతున్న ప్రజలు



-నిమ్మపల్లిలో రెండిళ్లలో దొంగతనం
-బంగారం, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు
-గ్రామాల్లో డప్పు చాటింపు చేయించిన పోలీసులు
-అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
-ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ,సీఐలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

వరుస దొంగతనాలతో మండల ప్రజలకు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకున్న దొంగలు వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు,ప్రజలకు కంటి మీదు కునుకులేకుండా చేస్తున్నారు. కోనరావుపేట మండలంలోని మంగళ్లపల్లిలో మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లగా, మర్తన్‌పేటలో మూడిండ్లలో దొంగతనం చేసి బంగారం,వెండి,నగదును ఎత్తికెళ్లిన మరుసటీ రోజైన శనివారం నిమ్మపల్లి గ్రామంలో రెండిళ్లలో చోరీ చేశారు.దీంతో మండల ప్రజలు రాత్రి పూట మరోచోటకు వెళ్లకుండా ఇండ్లలోనే భయం భయంగా గడిపే పరిస్థితి నెలకొంది. నిమ్మపల్లి గ్రామంలో మోగులోజు లక్ష్మిరాజం ఇంటి తాళాలు పగుల గొట్టి రూ.50వేల నగదు అరతులం బంగారం, చింతా గంగవ్వ ఇంటిలోకి చోరబడ్డ దొంగలు రూ.2 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఇలా వరుస దొంగతనాలు చోటు చేసుకోవడం, పోలీసులను దొంగలను పట్టుకోకపోవడంతో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఊరురా డప్పు చాటింపు వేయించి, రాత్రి వేళలో యువకులు గస్తీలు తిరగాలని సూచించారు. సంఘటన స్థలాన్ని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై అంజనేయులు పరిశీలించారు. డీఎస్పీ నాగేంద్రచారీ మాట్లాడుతూ గ్రామాల్లో చివర ఉన్న ఇండ్లను టార్గెట్ చేయడం, ఇండ్లకు తాళాలు ఉన్న వాటిలోనే దొంగతనానికి పాల్పడుతున్నారని అన్నారు. రాత్రిపూట గ్రామాల్లో రక్షక దళాలను ఏర్పాటు చేసి, గస్తీలు తిరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పోలీసు అధికారితో గ్రామ శివారులో ఉన్న ఇండ్ల వారిని అప్రమత్తంగా అవగహన కల్పిస్తామన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పెట్రోలింగ్ చేస్తూ, పటిష్ట చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.



## ఉత్తమ పత్రికా విలేకరి అవార్డు అందుకున్న రావుల వెంకటనారాయణ గౌడ్

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు, భాషోపాధ్యాయులు రావుల వెంకటనారాయణ గౌడ్, ఆలూరి కల్చర్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఉత్తమ పత్రికా విలేకరి 2024 పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం హైద్రాబాద్ రవీంద్రభారతిలో అలూరి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఆలూరి కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఆలూరి విల్సన్ సినీ నటుడు మణిచందన్, నేపథ్య గాయకుడు త్రినాదేశ్వర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని రావుల వెంకటనారాయణ, గౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో తాను చేసిన విశిష్టమైన సేవలను గుర్తించి ఉత్తమ పత్రిక విలేకరి అవార్డును అందజేసిన ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తంగడపల్లిలోని జెడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో శనివారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు డి.భార్గవి, పి.భాగ్యమ్మలు ప్రారంభించారు. ఈ సందర ్భంగా వైద్యులు డా॥జయంత్‌కుమార్ ఆధ్వర ్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను పంపిణీ చేయడంతో పాటు వారి కోసం సమకూర్చిన స్కూల్



బ్యాగులు, సైండిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పి.రాములు, మోటె సత్తయ్య, నర్సింగరావు, రాజేంద్ర ప్రసాద్, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## బీబీనగర్ నూతన ఎస్ఐగా ఎన్.రమేష్ బాధ్యతల స్వీకరణ

**బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**




బీబీనగర్ మండల నూతన ఎస్ఐగా ఎన్.రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ యుగేందర్ బదిలీపై పోచారం ఐటి కారిడార్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై బీబీనగర్‌కు రమేష్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు తమకు సహకరించాలన్నారు. చట్టాటలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## గుడిపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన డి.నర్సింహులు

**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**



గుడిపల్లి పోలీసు స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్‌గా డి.నర్సింహులు శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు, ఇక ్కడ పనిచేసిన రంజిత్‌రెడ్డి కోదాడ పట్టణంకు బదిలీ కావడంతో నల్లగొండ వీఆర్‌లో ఉన్న డి.నర్సింహులు గుడిపల్లి పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరుకు అందుబాటలో ఉంటు సమస్యలను పరిష్కారించడంతో పాటు మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాన్నారు.

## కొత్తపల్లి జెడ్‌పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 10:**



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవోగా సూర్యతేజ, కలెక్టర్‌గా విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా నవ్య, ఎమ్మెల్యేగా నానిలు పలువురిని అకార్షించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కుర్మారెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నసీమాసుల్తానా, సూర్యకాంతం, హేమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బిసి ఏ లో చేర్చాలి

**ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు**



**గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏ లో చేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు అన్నారు.శనివారం కొప్పోల్ సెంటర్‌లో పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ముదిరాజుల ఆర్థిక స్థితి గతులను అర్థం చేసుకొని సిఎం రేవంత్‌రెడ్డి తమ కులాన్ని బిసి ఏ లో చేర్చాలని ఆయన అన్నారు. ముదిరాజ్‌ల హక్కుల కోసం కొట్లాడిన పండగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన జయంతి, వర్థంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సర్పంచ్ బైరవోని నగేష్, వెంకటయ్య, కొ్ట్ర సత్తయ్య, బిక్షం, నరేందర్, సాయి, తుటిపల్లి యాదయ్య, శ్రీను, హరి, మల్లయ్య, ఎడ్ల గోవర్థన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



పుట్టిన శిశువుకు ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. శనివారం మండలంలోని జిన్నాయిచింత అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసాన నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి మధు సుధన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ శశికళ తల్లులు పాల్గొన్నారు.

## పెద్దకల్వలలో విఓ మీటింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దకల్వలలో విఓ మీటింగ్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సాధికారత కేంద్రం నుంచి జెండర్ స్పెషలిస్ట్ సుచిత, స్వప్న హాజరై మాట్లాడారు. బేటీ బచావో, బేటీ పడావో ముఖ్య ఉద్దేశం, లింగ వివక్షత, బృణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్ నెంబర్, పోషక ఆహారాలు, పిసి అండ్ పిఎన్‌డిటి, చైల్డ్ మ్యారేజీ యాక్ట్, పోక్సో చట్టం, సఖీ సేవలు తదితర వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సిఎ స్వరూప, విఓ ప్రెసిడెంట్స్, విఓఎలు ఉన్నారు.